
అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ చేత



# మన పూర్వీకుల యొక్క విశ్వాసమనకు యధార్ధముగా ఉండుట

జాన్ లిన్‌ఫోర్డ్ తాను, తన భార్య మారియా, మరియు వారి ముగ్గురు కుమారులు ఇంగ్లండ్, గ్రేవ్లీలో తమ ఇంటిని విడిచి గొప్ప సాల్ట్‌లేక్ వేలీలో పరిశుద్ధులను చేరుకొనుటకు వేల మైళ్ళు ప్రయాణించుటకు వారు నిర్ణయించినప్పుడు అతడికి 43 సంవత్సరాలు. ఒక మిషను సేవ చేస్తున్న వారి నాలగవ కుమారుడిని వారు విడిచి, వారికి సంబంధించిన వాటిని అమ్మివేసి, లివర్‌పూల్‌లో థార్టన్ నౌక ఎక్కి ప్రయాణం చేసారు.

న్యూయార్క్ పట్టణానికి సముద్రముపై, తరువాత నేలపై ప్రయాణము, అంత గొప్పగా జరగలేదు. అయినప్పటికిని, లిన్‌ఫోర్డ్స్ మరియు ఇతర కడవరి దిన పరిశుద్ధులు థార్టన్ పై ప్రయాణించి, దురదష్టకరమైన జేమ్స్ జి. విల్లి హాండ్‌కార్ట్ కంపెనీలో భాగముగా, 1856, జూలై 15న ఐవా పట్టణమును విడిచి పెట్టిన వెంటనే, కష్టాలు ప్రారంభమయ్యాయి.

కఠినమైన వాతావరణం మరియు కఠినమైన ప్రయాణం, జాన్‌తో కలిపి, కంపెనీలో అనేకమందిని నష్టపరచాయి. చివరకు అతడు చేతిబండిలో లాగబడినంతగా చాలా అస్వస్థతచెంది బలహీనుడయ్యాడు. కంపెనీ వయోమింగ్ చేరేసరికి, అతడి పరిస్థితి చాలా విషమించింది. అక్టోబరు 21న, జాన్ యొక్క మర్త్య ప్రయాణము ముగిసిన కేవలం కొన్ని గంటలకు సాల్ట్‌లేక్ సిటీ నుండి ఒక సహాయక సిబ్బంది చేరుకున్నది. ఆ ఉదయకాలమున, స్వీట్ వాటర్ నది యొక్క తీరమున అతడు చనిపోయాడు.

జాన్ తన కుటుంబమును సీయోను తీసుకొని వెళ్ళుటకు ప్రయాసలు, కష్టాలు, మరియు ఇబ్బందుల కొరకు సౌకర్యము మరియు సౌఖ్యమును బదులుగా ఇచ్చిన అతడు విచారించాడా?

“లేదు, మారియా,” చనిపోయే ముందు అతడు తన భార్యతో అన్నాడు. “మనము వచ్చినందుకు నేను సంతోషిస్తున్నాను. సాల్ట్‌లేక్ చేరే వరకు నేను బ్రతికియుండను, కాని నీవు, బాలురు ఉంటారు, మరియు మన బాలురు పెరిగి పెద్దవారై, సీయోనులో తమ స్వంత కుటుంబాలను పెంచగలిగిన యెడల మనము అనుభవించిన దానికంతటకి నేను విచారించను.”[1]

మారియా మరియు ఆమె కుమారులు వారి ప్రయాణమును పూర్తి చేసారు. దాదాపు 30 సంవత్సరాల తరువాత మారియా, చనిపోయినప్పుడు, ఆమె మరియు జాన్ విశ్వాసము, సేవ, సమర్పణ, మరియు త్యాగము యొక్క వారసత్వమును విడిచి వెళ్ళారు.

ఒక కడవరి దిన పరిశుద్ధునిగా ఉండుట అనగా ఒక అగ్రగామిగా ఉండుట, ఏలయనగా ఒక అగ్రగామికి

నిర్వచనము “ఇతరులు అనుసరించుటకు మార్గమును సిద్ధపరచుటకు లేక తెరచుటకు ముందుగా వెళ్ళు ఒకరు.”[2] ఒక అగ్రగామిగా ఉండుట త్యాగముతో పరిచయము కలిగియుండుట. సంఘ సభ్యులు ఇకముందు తమ గృహాలను వదిలి, సీయోనుకు వెళ్ళుటకు అడగబడనప్పటికిని, వారు తరచుగా, పాత అలవాట్లు, దీర్ఘకాల ఆచారములు మరియు ఆనందించే స్నేహితులను వారు విడిచిపెట్టాల్సియున్నది, కొందరు తమ సంఘ సభ్యత్వమును వ్యతిరేకించు కుటుంబ సభ్యులను విడిచి వెళ్ళు బాధాకారమైన నిర్ణయాన్ని చేస్తారు. కడవరి దిన పరిశుద్ధులు ఆ ప్రశస్తమైన వారు ఇంకా గ్రహిస్తారని మరియు అంగీకరిస్తారని ప్రార్థిస్తూ ముందుకు సాగుతారు.

అగ్రగామి యొక్క మార్గము సులభమైనది కాదు, కాని మనము అంతిమ అగ్రగామి — రక్షకుడు — అడుగుజాడలను వెంబడిస్తాము — ఆయన వెంబడించుటకు మార్గమును మనకు చూపుచూ ముందుగా వెళ్ళారు.

“వచ్చి, నన్ను వెంబడించుము,”[3] ఆయన ఆహ్వానించారు.

“నేనే మార్గమును, సత్యమును, జీవమును,”[4] ఆయన ప్రకటించారు.

“నా యొద్దకు రమ్ము,”[5] ఆయన పిలిచాడు.

మార్గము కష్టమైనది కావచ్చు. పవిత్రత, నిజాయితీ, మరియు దేవుని ఆజ్ఞలకు విధేయతను ఎగతాళి చేయు మరియు విసిగించు అవివేక వ్యాఖ్యానాలను ఎదిరించుట కొందరికి కష్టమైనదిగా ఉండవచ్చు. సూత్రమునకు కట్టుబడి యుండుటను లోకము ఎల్లప్పుడు చులకన చేయును. ఒక ఓడను నిర్మించుటకు నోవా అడగబడినప్పుడు, మూర్ఖులైన జనులు మేఘములేని ఆకాశమును చూచి — వర్షము వచ్చే వరకు — వెక్కిరించారు మరియు ఎగతాళి చేసారు.

చాలా శతాబ్దాల క్రితం, అమెరికా దేశములో, జనులు సందేహించారు, గొడవపడ్డారు, మరియు జారహెమ్లాను అగ్ని దహించి, మొరోనిహాను భూమి ముంచి వేసి, మరియు మొరోనైను నీళ్ళు మింగివేసేంత వరకు అవిధేయులయ్యారు. ఎగతాళి చేయుట, వెక్కిరించుట, దురుసుతనము, మరియు పాపము ఇకలేవు. బదులుగా అవి విచారగ్రస్తమైన నిశ్శబ్దము, దట్టమైన చీకటితో ఉంచబడినవి. దేవుని యొక్క సహనము ముగిసింది. ఆయన కాలపట్టిక నెరవేర్చబడింది.

ఇంగ్లండ్‌లో హింసను “దేవుడు . . . సిద్ధపరచిన స్థలము,”[6] కు ఆమె ప్రయాణములోని కష్టములు, ఆమె కుటుంబము మరియు సంఘము కొరకు ఆమె భరించిన తదుపరి శ్రమలు లక్ష్యపెట్టకుండా మారియా లిన్‌ఫోర్డ్ తన విశ్వాసమును కోల్పోలేదు,

మారియా యొక్క జ్ఞాపకార్థముగా సమర్పించబడిన 1937 సమాధి చేయు కార్యక్రమములో, ఎల్డర్ జార్జ్ అల్‌బర్ట్ స్మిత్ (1870-1951) ఆమె సంతతిని అడిగారు: “మీ పూర్వీకుల విశ్వాసమునకు యధార్థముగా మీరు జీవిస్తారా? . . . మీ కోసం (వారు) చేసిన త్యాగములన్నిటికి యోగ్యతగా ఉండుటకు ప్రయాసపడుము.”[7]

మన హృదయాలలో, మన గృహాలలో, మన సమాజములలో, మరియు దేశాలలో సీయోనును నిర్మించుటకు మనము వెదకినప్పుడు, యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము ద్వారా దాని నిరీక్షణ మరియు వాగ్దానముతో, పునస్థాపించబడిన సువార్త యొక్క దీవెనలు మనము ఆనందించునట్లు వారి సమస్తమును ఇచ్చిన వారి యొక్క నిశ్చయమైన ధైర్యము మరియు నిలకడయైన విశ్వాసమును మనము జ్ఞాపకముంచుకొందుము గాక.

**వివరణలు**

1. See Andrew D. Olsen, *The Price We Paid* (2006), 45–46, 136–37.
2. *The Compact Edition of the Oxford English Dictionary* (1971), “pioneer.”
3. లూకా 18:22.
4. యోహాను 14:6.
5. యోహాను 7:37; 3 నీఫై 9:22 కూడ చూడుము.
6. “Come, Come, Ye Saints,” *Hymns,* no. 30.
7. See Olsen, *The Price We Paid,* 203–4.

---

ఈ సందేశమునుండి బోధన

వారి జీవితాలలో వారికి ముందుగా వెళ్ళి అగ్రగాములుగా ఉన్న జనులను గూర్చి ఆలోచించమని మీరు బోధించువారిని అడుగుటకు ఆలోచించుము. ఇతరుల కొరకు వారు అగ్రగాములుగా ఉండి మరియు మార్గము సిద్ధపరచినప్పటి సమయమును వారిని అడుగుము. వారు త్యాగము చేయాల్సిన క్షణములు మరియు అది ఎందుకు విలువైనదో లోతుగా ఆలోచించమని వారిని అడుగుము. తరువాత “అంతిమ అగ్రగామి”, రక్షకుని గూర్చి వారి సాక్ష్యమును చెప్పమని మీరు వారికి సవాలు చేయండి.

యువత

## వారి విశ్వాసమునకు యధార్థముగా ఉండుట

అధ్యక్షులు మాన్సన్ ఒక అగ్రగామి కుటుంబము గూర్చిన వృత్తాంతమును చెప్పుచున్నారు మరియు తరువాత అధ్యక్షులు జార్జ్ అల్‌బర్ట్ స్మిత్‌ను వ్యాఖ్యానించారు: "మీ పూర్వీకుల విశ్వాసమునకు యధార్థముగా మీరు జీవిస్తారా? . . . మీ కోసం (వారు) చేసిన త్యాగములన్నిటికి యోగ్యతగా ఉండుటకు ప్రయాసపడుము." మీకు అగ్రగామి పూర్వీకులు ఉన్నా లేక సంఘము యొక్క మొదటి తరము సభ్యులైనా, నడిపింపు మరియు బలము యొక్క మాదిరులను మీరు వెదకుతారా? మీరు ప్రారంభించటానికి ఇక్కడ మంచి విధానమున్నది:

1. మీరు మెచ్చుకొను జనుల యొక్క జాబితాను చేయుము. వారు మీ స్వంత కుటుంబ సభ్యులు (గతము లేక ప్రస్తుతం), స్నేహితులు, సంఘ నాయకులు, లేక లేఖనాలలో జనులు కావచ్చు.

2. వారికున్న మీకు నచ్చే లక్షణాలను వ్రాయుము. మీ అమ్మ నిజంగా ఓపికగా ఉంటుందా? మీ స్నేహితురాలు ఇతరులతో దయ కలిగియుండవచ్చు. బహుశా మీరు సేనాధిపతి మొరోనై ధైర్యమును ప్రేమించవచ్చు.

3. మీ జాబితానుండి ఒక లక్షణాన్ని తీసుకొనుము, మరియు "ఈ లక్షణాన్ని నేను ఎలా సంపాదించగలను? మీకై మీరు ప్రశ్నించుకొనుము. నా జీవితంలో దీనిని వృద్ధి చేయటానికి నేను చేయాల్సినదేమిటి?"

4. ఈ లక్షణాన్ని వృద్ధి చేయటానికి మీ ప్రణాళికలను వ్రాయుము మరియు మీ లక్ష్యమును మీరు గుర్తు చేయుటకు మీరు తరచుగా దానిని చూచునట్లు ఎక్కడైనా దానిని ఉంచుము. పరలోక తండ్రి యొక్క సహాయము కొరకు ప్రార్థన చేయుము మరియు మీ పురోభివృద్ధి క్రమంగా పరిశీలించుము. ఈ లక్షణాన్ని మీరు తగినంతగా వృద్ధి చేసారని ఒకసారి మీరు భావించాక, పనిచేయుటకు మీరు మరొక క్రొత్త లక్షణాన్ని ఎన్నుకొనవచ్చు.

మనలో గొప్ప లక్షణాలను మనము వృద్ధి చేసినప్పుడు, మన పూర్వీకుల విశ్వాసమును మరియు వారు చేసిన త్యాగములను మనము గౌరవించుట మాత్రమే కాదు, కాని మన చుట్టూ ఉన్నవారి మేలు కొరకు ఒక ప్రభావముగా కూడ మనము ఉండగలము.

పిల్లలు

## మీరు కూడా ఒక అగ్రగామి!

అగ్రగాములు ఇతరులు అనుసరించుటకు మార్గమును సిద్ధపరచు జనులు.

ఒక చిత్రమును గీయము లేక మీ పూర్వీకులలో ఒకరి యొక్క చిత్రమును వెదకుము. మీరు వెంబడించుటకు మీకోసం మార్గమును వారెవిధంగా సిద్ధపరచారో ఒక వృత్తాంతమును మీరు కనుగొనగలరా? ఈరోజు మీరు ఒక అగ్రగామిగా ఉండగల రెండు విధానములను వ్రాయుము. మీ తదుపరి కుటుంబ గృహ సాయంకాలమునందు మీ అభిప్రాయాలను మీరు పంచుకొనగలరు.

© 2016 by Intellectual Reserve, Inc. చే అన్ని హక్కులు కలిగియున్నది. అ.సం.రాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము 6/15. అనువాద ఆమోదము 6/15.
Translation of *First Presidency Message, July 2016* యొక్క అనువాదము. Telugu. 12867 421

దర్శించి బోధించు సందేశము, జూలై 2016

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# మాతాపితృత్వము కొరకు మన సాధ్యత

*ప్రార్థనాపూర్వకముగా ఈ అంశాలను చదివి, ఏవి పంచుకోవాలో తెలుసుకొనుటకు వెదకండి. "కుటుంబము:లోకమునకు ఒక ప్రకటన" అర్థము చేసుకొనుట దేవునియందు మీ విశ్వాసాన్ని వృద్ధిచేసి, దర్శించి బోధించుట ద్వారా మీరు కావలికాయు వారిని ఏవిధంగా దీవించును? ఎక్కువ సమాచారము కొరకు, reliefsociety.lds.org దర్శించండి.*

"దేవుని యొక్క ఆత్మ బిడ్డలు మర్త్య జననము కలిగి, నిత్య జీవము వైపు వృద్ధి చెందుటకు ఒక అవకాశము ఆవశ్యకమైనది," పన్నెండుమంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ డాల్లిన్ హెచ్. ఓక్స్ బోధించారు. "సంతోషము యొక్క గొప్ప ప్రణాళిక యొక్క అంతిమ ఉద్దేశము యొక్క వెలుగులో, భూమిపై మరియు పరలోకములో అంతిమ నిధి మన పిల్లలు మరియు మన సంతతి అని నేను నమ్ముచున్నాము."[1]

పన్నెండుమంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ నీల్ ఎల్. ఆండర్సన్ చెప్పారు:

"మనము కుటుంబములందు విశ్వసించుచున్నాము, మరియు మనము పిల్లలయందు నమ్ముచున్నాము. . . .

"'. . . దేవుడు (ఆదాము మరియు హవ్వ) తో చెప్పాడు, ఫలించి, అభివృద్ధిపొంది విస్తరించి, భూమిని నిండించుము' (ఆదికాండము 1:28) . . .

"యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల యొక్క సంఘములో ఈ ఆజ్ఞ మరచిపోబడలేదు లేక ప్రక్కన పెట్టబడలేదు."[2]

ఈ జీవితములో మనలో ప్రతిఒక్కరు తల్లిదండ్రులు కానప్పటికిని, ప్రతీ వయస్సు యొక్క పిల్లలను మనము పోషించగలము. పరలోక తండ్రి యొక్క కుటుంబము యొక్క భాగముగా ఉండు దీవెనలను మనము ఆనందిస్తాము, మరియు భూలోక కుటుంబము యొక్క భాగముగా ఆనందములు మరియు సవాళ్ళను మనము అనుభవిస్తాము. అనేకమందికి, మాతాపితృత్వము నిత్యత్వములలో వారికి ఎదురుచూచును.

### *అదనపు లేఖనాలు*

కీర్తనలు 127:3; మత్తయి 18:3–5; 1 నీఫై 7:1; మోషే 5:2–3.

### జీవిస్తున్న వృత్తాంతములు

"నేటి ప్రపంచములో అనేక స్వరములు పిల్లలను కలిగియుండుట యొక్క ప్రాముఖ్యతను తగ్గిస్తున్నాయి లేక ఆలస్యము చేయుట లేక కుటుంబములో పిల్లలను పరిమితం చేయుట సూచిస్తున్నాయి," ఎల్డర్ ఆండర్సన్ చెప్పారు. "ఐదుగురు పిల్లలు గల (మన విశ్వాసమునకు చెందని) ఒక క్రైస్తవ తల్లి చేత వ్రాయబడిన ఒక బ్లాగ్‌కు నన్ను సూచించింది. ఆమె వ్యాఖ్యానించింది: 'ఈ సంప్రదాయములో (ఎదుగుట), మాతృత్వములో బైబిలుకు సంబంధించిన దృష్టికోణమును పొందుట చాలా కష్టమైనది. . . . పిల్లలు కళాశాల కంటె ప్రత్యేకంగా ఉన్నారు. ఖచ్చితంగా ప్రపంచ ప్రయాణమును మించి. ఖాళీ సమయంలో బయటకు వెళ్ళు సామర్ధ్యమును మించి. వ్యాయామశాలలో మీ శరీరమునకు పదును పెట్టుట మించి. మీరు పొందగల లేక పొందాలని ఆశించు ఏ ఉద్యోగమునైనా మించి ప్రత్యేకంగా ఉన్నారు.' తరువాత ఆమె చేర్చును: 'మాతృత్వము ఒక అలవాటు కాదు, అది ఒక పిలుపు. వాళ్ళు స్టాంపులకంటె అందమైన వారిగా ఉన్నారు కనుక మీరు వారిని సేకరించుటలేదు. అది సమయాన్ని గట్టిగా పట్టుకొనగలిగిన యెడల ఏదైనా చేయగలిగేది కాదు. దానికోసమే దేవుడు మీకు సమయాన్ని ఇచ్చాడు.'"[3]

### వివరణలు

1. Dallin H. Oaks, "The Great Plan of Happiness," *Ensign,* Nov. 1993, 72, 75.
2. Neil L. Andersen, "Children," *Liahona,* Nov. 2011, 28.
3. Neil L. Andersen, "Children," 28.

### *దీనిని పరిగణించండి*

మన భూలోక కుటుంబము ఏ విధాలుగా మన పరలోక కుటుంబము వలె ఉన్నది?

© 2016 by Intellectual Reserve, Inc. చే అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము 6/15. అనువాద ఆమోదము6/15. Translation of *Visiting Teaching Message, July 2016* యొక్క అనువాదము. Telugu. 12867 421